# మా గోడు వినేదెవరు..?

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

అయ్యా.. నా పేరు నారపోగు వెంకటేశ్వర్లు.. మాది చింతకాని మండలం సీతంపేట గ్రామం.. నాకు నాగులవంచ రెవెన్యూలో సర్వే నెంబర్ 556, 591, 591బై ఆ, 593 అనే సర్వే నెంబర్లలో మొత్తం 3.12 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఇందులో నా అక్కర నిమిత్తం కొంత భూమిని నాగులవంచ గ్రామానికి చెందిన తోటకూరి స్వప్న అను వారికి అమ్మిన. నాకు అత్యవసర నిమిత్తం డబ్బులు అవసరం ఉండి పొలం అమ్మాల్సి వచ్చింది. పొలం అమ్మినప్పుడు కొంత డబ్బు బయానాగా తీసుకున్నాను. మిగతా డబ్బులు నా పొలం రిజిస్ట్రేషన్ చేయించిన తరువాత ఇచ్చేటట్టుగా అగ్రిమెంటు చేయించుకున్నాము. కానీ నా పేరున డిజిటల్ పాస్ బుక్ ఉంది, నాకు రైతుబంధు వస్తోంది. కానీ ధరణి పోర్టల్‌లో నా పొలం అసైన్డ్ ల్యాండ్ అని నమోదు కావడంతో నా పొలం కొనుగోలు చేసిన వ్యక్తికి భూ బదలాయింపు కావడానికి అడ్డంకిగా మారింది. ఇప్పటికి కలెక్టర్ కార్యాలయానికి, రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్లినా ఎంతకీ ప్రయోజనం లేకుండా పోయింది. ఎవరికి చెప్పుకున్నా సమస్య పరిష్కారం కావాలంటే అసైన్డ్ భూమి అనే పదం ఉండకూడదని అంటున్నారు. ఒక పక్క భూమి బదలాయింపు జరగక, మరో పక్క అర్థిక ఇబ్బందులతో డబ్బులు అవసరం ఉండి అమ్ముకున్న నాకు పొలం డబ్బులు చేతికి రాకుండా పోయాయి. నా ఆర్థిక పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. అందుకే నా సమస్యను అర్థం చేసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని నారపోగు వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇప్పటికి 64సార్లు తిరిగినా ప్రయోజనం లేదు...**

తన భూమిని అమ్ముకోవడానికి అవకాశం కల్పించాలనీ, అసైన్డ్ పేరున ఉన్న భూమిని మార్చి పట్టా భూమికింద చూపాలని ఇప్పటికి అధికారుల చుట్టూ 64సార్లు తిరిగానని నారపోగు వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కార్యాలయాల చుట్టూ తిరగడానికి రూ.30వేలు ఖర్చయిపోయయానీ, 2022నుండి ఈ సమస్య పరిష్కారం కోసం తిరగని ఆఫీసులేదు, కలవని అధికారి లేదని నారపోగు వెంకటేశ్వర్లు వాపోతున్నాడు. ఇదే విషయంలో ఒక సారి తన ఫిర్యాదును, తను సమర్పించిన దరఖాస్తు ఫైల్ పోగొట్టినారనీ, అయినా కొత్తగా ఫైల్ అందజేశాననీ, నేటికీ తన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తన సమస్య పరిష్కారం కాకపోతే తనకు మరిన్ని కష్టాలు తప్పవని ఆయన వేడుకుంటున్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తన సమస్యకు పరిష్కారం చూపాలని వేడుకుంటున్నాడు.





02

తెలంగాణ ప్రభుత్వము

జిల్లా : ఖమ్మం
మండలం : చింతకాని
డివిజన్ : ఖమ్మం
గ్రామం : నాగులవంచ

**వ్యవసాయ భూమి వివరములు** తేది : 07-04-2018

| క్ర.సం. | సర్వే నెం./ సబ్ డివిజన్ నెం. | విస్తీర్ణము ఎ.గు. | భూమి పొందిన పద్ధతి | రిమార్కులు | తహశీల్దార్ సంతకం |
|---|---|---|---|---|---|
| 1 | 556/ఈ3 | 0.2200 | అనువంశికము | ఇనాం | [signature] |
| 2 | 591/అ2/2/1 | 0.2700 | కొనుగోలు | పట్టా | [signature] |
| 3 | 591/ఆ/1/1 | 0.2000 | కొనుగోలు | పట్టా | [signature] |
| 4 | 593/2 | 1.2300 | అనువంశికము | పట్టా | [signature] |
| పూర్తి విస్తీర్ణము | | 3.1200 | | | |



తెలంగాణ ప్రభుత్వము
పట్టాదారు పాసు పుస్తకం
భూమి యాజమాన్య హక్కు పత్రం

జిల్లా: ఖమ్మం
డివిజన్ : ఖమ్మం
మండలం: చింతకాని
గ్రామం : నాగులవంచ

పాస్ బుక్ నెం. : T26020140390

ఖాతా నెం. : 627